# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA


శుక్రవారం FRIDAY 8.12.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10+8 Pages: 10+8 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 183 ‖ వెల (Price) రూ.6.50 | ఏకాదశి

శుక్రవారం, సూర్యోదయం: 6-34, సూర్యాస్తమయం: 5-41. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు కార్తీక మాసం కృష్ణ పక్షం తిథి: ఏకాదశి మర్నాడు ఉదయం 6-31 వరకు. నక్షత్రం: హస్త ఉదయం 8-54 వరకు, తదుపరి చిత్త. వర్జ్యం: సాయంత్రం 5-31 నుంచి రాత్రి 7-14 వరకు. రాహుకాలం: ఉదయం 10-44 నుంచి పగలు 12-07 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-47 నుంచి ఉదయం 9-32 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-29 నుంచి పగలు 1-14 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 3-49 నుంచి తెల్లవారుజామున 5-33 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## నచ్చిన కలల్ని కనొచ్చు



**నిద్రలోనే నియంత్రించొచ్చు!**

**ఏఐ ఆధారిత పరికరాన్ని అభివృద్ధి చేసిన అమెరికన్ స్టార్టప్**

**1.25 - 1.66 లక్షలు పలుకనున్న ధర**

› 5

## 20న పోచంపల్లికి రాష్ట్రపతి



**చేనేత వస్త్రాలు, వీవింగ్, కార్మికుల జీవన శైలిని తెలుసుకోనున్న ద్రౌపది ముర్ము**

› 7



గురువారం హైదరాబాద్ ఎల్బీస్టేడియంలో ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకార కార్యక్రమంలో గవర్నర్ తమిళిసైతోపాటు అతిథులుగా హాజరైన కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ముఖ్యనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ తదితరులు

# 12 మందితో కాంగ్రెస్ క్యాబినెట్

- ఎల్బీస్టేడియంలో ప్రమాణం చేయించిన గవర్నర్
- ఆరు గ్యారెంటీలపై ముఖ్యమంత్రి తొలి సంతకం
- దివ్యాంగురాలు రజినీకి ఉద్యోగంపై రెండో సంతకం
- ప్రమాణ స్వీకారం తర్వాత సోనియా ఆశీస్సులు
- హాజరైన ఖర్గే, రాహుల్, ప్రియాంక, సిద్ధరామయ్య
- సచివాలయంలో అధికారిక బాధ్యతల స్వీకరణ
- నేడు ఉదయం పూలే ప్రజాభవన్‌లో ప్రజాదర్బార్
- సంక్షేమ, అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దుతా: రేవంత్
- ప్రమాణం అనంతరం రాష్ట్ర క్యాబినెట్ తొలి భేటీ

## సీఎంగా రేవంత్‌రెడ్డి.. డిప్యూటీగా భట్టి విక్రమార్క

## మరో 10 మంది మంత్రుల ప్రమాణ స్వీకారం

**రేవంత్ మంత్రివర్గం**

- భట్టి విక్రమార్క- డిప్యూటీ సీఎం
- ఉత్తమ్ కుమార్‌రెడ్డి
- దామోదర రాజనర్సింహ
- కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- పొన్నం ప్రభాకర్
- కొండా సురేఖ • సీతక్క
- తుమ్మల నాగేశ్వరరావు
- జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎంగా భట్టి విక్రమార్కతోపాటు మరో 10 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారితో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రమాణం చేయించారు. మధ్యాహ్నం 1.04 గంటలకు ముహూర్తం ఖరారు చేసినప్పటికీ కాస్త ఆలస్యంగా 1.21 గంటలకు రేవంత్‌రెడ్డి ప్రమాణం చేశారు. ఆయన తర్వాత వరుసగా డిప్యూటీ సీఎంగా భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు ప్రమాణం చేశారు. సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు సంబంధించి అభయహస్తం చట్టం చేయడంపై తొలి సంతకం చేశారు. ఆ తర్వాత గతంలో ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగురాలైన రజినికి ప్రభుత్వం ఉద్యోగం ఇస్తూ రెండో ఫైలుపై సంతకం చేశారు. ప్రమాణ స్వీకారంలో మూడు భిన్న ఘటనలు జరిగాయి. అందరూ › 3వ పేజీలో

# తెలంగాణ ఆర్థికంపై శ్వేతపత్రమిస్తం

- త్వరలో ప్రకటిస్తామన్న మంత్రి శ్రీధర్‌బాబు
- 9వ తేదీ నుంచి కాంగ్రెస్ రెండు గ్యారెంటీల అమలు
- అదేరోజునుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- ఆరోగ్య శ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు
- 200 యూనిట్ల ఫ్రీ కరెంటుకు క్యాబినెట్ ఆమోదం
- 9న అసెంబ్లీ సమావేశం, ఎమ్మెల్యేల ప్రమాణం
- నేడు విద్యుత్తు, ఆర్టీసీ, ఆరోగ్యశ్రీపై సీఎం సమీక్ష
- క్యాబినెట్ నిర్ణయాలను వెల్లడించిన దుద్దిళ్ల, పొన్నం



హైదరాబాద్, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై త్వరలో శ్వేత పత్రం విడుదల చేస్తామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో గురువారం సచివాలయంలో తొలి క్యాబినెట్ భేటీ జరిగింది. ఈ సందర్భంగా చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలను మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ మీడియాకు వెల్లడించారు. 2014 నుంచి 2023 డిసెంబర్ 7 వరకు అన్ని శాఖల్లో చేసిన ఖర్చు, వాటివల్ల ఏ మేరకు ప్రయోజనం కలిగిందో ప్రజలకు శ్వేతపత్రం ద్వారా వివరిస్తామని చెప్పారు. ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో మొదటి విడతగా రెండు గ్యారెంటీలను అమలు చేయాలని నిర్ణయించామని తెలిపారు. ఈ నెల 9వ తేదీన కాంగ్రెస్ నేత సోనియాగాంధీ జన్మదినం › 2వ పేజీలో



శివధర్‌రెడ్డి



శేషాద్రి

## ఇంటెలిజెన్స్ చీఫ్‌గా శివధర్‌రెడ్డి

› 3

**సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీగా శేషాద్రి**

**నేడో రేపో వెలువడనున్న ఉత్తర్వులు**



## రేవంత్.. ఇదేం అహంకారం?

**దేశాన్ని చీల్చాలనుకుంటున్నారా?**

**'బీహార్ డీఎన్‌ఏ' వ్యాఖ్యలపై కేంద్రమంత్రి రవిశంకర్ ధ్వజం**

› 2

**క్షమాపణలు చెప్పాలని డిమాండ్**

**బీహార్ ప్రజల మనోభావాల్ని దెబ్బతీశారు: కేంద్రమంత్రి చౌబె**


## 55 లక్షల అక్రమ సిమ్ కార్డులు

**దేశవ్యాప్తంగా 1.31 లక్షల సిమ్ కార్డులతో సైబర్ నేరాలు**

**నకిలీ డాక్యుమెంట్లతో సిమ్‌లను అమ్మిన 70 వేల ఏజెన్సీలు**

› 8

**పార్లమెంటుకు తెలిపిన కేంద్రం**



› 5

## పెయిన్ కిల్లర్ మెఫ్టాల్‌తో జాగ్రత్త

**ట్యాబ్లెట్లతో దుష్ప్రభావాలు**

**హెచ్చరించిన కేంద్రప్రభుత్వం**

## గిరిజన వర్సిటీకి లోక్‌సభ ఆమోదం

**సమ్మక్కసారక్క వర్సిటీపై**

› 2

**ఫలించిన బీఆర్‌ఎస్ పోరాటం**

**నెరవేరిన తెలంగాణ ప్రజల కల**


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 68 | 71 | 135 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 93 | 153 |

Conditions Apply.

Issued in the interest of consumers




మిగ్‌జాం తుఫాన్ ప్రభావంతో రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో నేలవాలిన వరి పంటను వ్యవసాయాధికారికి చూపుతున్న రైతులు

# 4.72 లక్షల ఎకరాల్లో దెబ్బతిన్న పంటలు

## ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో అపార నష్టాన్ని మిగిల్చిన తుఫాన్

- రెండు రోజులు కురిసిన భారీ వర్షాలు
- నేలకొరిగిన పంటలు.. తడిసిన ధాన్యం

**మిగ్‌జాంతో పెరిగిన చలి**

- రాష్ట్రమంతా పడిపోయిన ఉష్ణోగ్రతలు
- తెలంగాణ ఈశాన్య దిశన అల్పపీడనం


హైదరాబాద్, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో మిగ్‌జాం తుఫాన్ ప్రభావంతో మంగళ, బుధవారాల్లో కురిసిన భారీ వర్షాలతో 4.72 లక్షల ఎకరాల్లో పంటలు నీట మునిగి అన్నదాతలకు అపార నష్టం వాటిల్లింది. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో వరిపైర్లు నేలవాలగా పత్తి, మిర్చి, మక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. చాలా ప్రాంతాల్లో కోసిన వరి పైరుతోపాటు › 2వ పేజీలో

# తగ్గిన రైతు ఆత్మహత్యలు

## రాష్ట్రంలో 2021తో పోల్చితే 2022లో 59% తగ్గుదల

- కౌలురైతులు, వ్యవసాయ కూలీల బలవన్మరణాల్లేవ్
- ఫలించిన వ్యవసాయ సంబంధిత చర్యలు, పథకాలు
- దేశవ్యాప్తంగా పెరిగిన అన్నదాతల ఆత్మహత్యలు
- ఎన్సీఆర్బీ నివేదిక-2022లో వెల్లడి

హైదరాబాద్, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గాయని జాతీయ నేర గణాంకాల సంస్థ (ఎన్సీఆర్బీ) వెల్లడించింది. దేశవ్యాప్తంగా రైతుల ఆత్మహత్యల సంఖ్య పెరుగుతుండగా.. తెలంగాణలో తగ్గిపోవడం గమనార్హం. 2021తో పోలిస్తే 2022లో తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు తగ్గాయని ఎన్సీఆర్బీ తెలిపింది. 2021లో రాష్ట్రంలో 303 రైతు ఆత్మహత్యలు నమోదవగా 2022లో 178 మాత్రమే నమోదైనట్టు తెలిపింది. తెలంగాణలో కౌలు రైతులు, వ్యవసాయ ఆధారిత కూలీల బలవన్మరణాలు నమోదు కాలేదని నివేదిక వెల్లడించింది. అయితే, దేశవ్యాప్తంగా నమోదైన అన్ని రకాల ఆత్మహత్యల్లో 6.6 శాతం మంది వ్యవసాయ రంగానికి చెందినవారే ఉండటం గమనార్హం. 2022లో దేశవ్యాప్తంగా అన్ని రకాల కారణాలు కలిపి 1,70,924 మంది ప్రజలు ఆత్మహత్య చేసుకోగా వారిలో 5,207 మంది రైతులతోపాటు మరో 6,083 మంది కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు బలవన్మరణానికి పాల్పడ్డారు. 2021తో పోలిస్తే 2022లో దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగానికి చెందిన వారి ఆత్మహత్యల్లో 3.75 శాతం పెరుగుదల నమోదైనట్టు › 2వ పేజీలో



గురువారం ఎర్రవల్లిలో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్, మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్ తదితరులు

# ప్రజాసేవే ముఖ్యం

- ప్రజలే జీవితం.. వారితోనే మమేకం కావాలి
- ధైర్యంగా ఉండండి
- బీఆర్‌ఎస్ నేతలతో అధినేత కేసీఆర్
- నాలుగోరోజూ ఎర్రవల్లికి పోటెత్తిన శ్రేణులు

హైదరాబాద్, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ): 'అధైర్యపడొద్దు. ధైర్యంగా ఉండండి. ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగుదాం' అని ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులకు బీఆర్‌ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఉద్బోధించారు. ప్రజా జీవితంలో ఉన్నప్పుడు ఆటుపోట్లు సహజమని, ఎన్నికల్లో ఓడిపోయినంతమాత్రాన ప్రజలకు దూరంగా ఉండటం నాయకుల లక్షణం కాదని పేర్కొన్నారు. గురువారం ఎర్రవల్లిలోని తన నివాసానికి వరుసగా నాలుగో రోజు కూడా పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తరలివచ్చారు. కేసీఆర్‌తో కలిసి ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు. కేసీఆర్‌ను కలిసినవారిలో ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీలు సిరికొండ మధుసూదనాచారి, శేరి సుభాష్‌రెడ్డి, యెగ్గె మల్లేశం, గంగాధరగౌడ్, మాజీ మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, డీఎస్ రెడ్యానాయక్, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా, పార్టీ నేతలు గ్యాదరి బాలమల్లు, వీ ప్రకాశ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. అధైర్యపడొద్దని, భవిష్యత్తు కార్యాచరణపై దృష్టిసారించి నిత్యం ప్రజల్లో ఉండాలని ఉద్బోధించారు. దేశంలో మరే › 2వ పేజీలో

**2012 అక్టోబర్**



2012 అక్టోబర్ నాటి వీడియోలో హైదరాబాద్‌లోని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం క్యాంప్ కార్యాలయం ముందు స్పష్టంగా కనిపిస్తున్న ఐరన్ ఫెన్సింగ్

**2023 డిసెంబర్ 7**



తెలంగాణ ముఖ్యమంత్రి అధికారిక నివాసం ముందున్న ఐరన్ గ్రిల్స్, ఫెన్సింగ్‌ను గురువారంనాడు తొలగిస్తున్న సిబ్బంది

# కంచె వేసిందీ వారే.. తీసిందీ వారే

## ఉద్యమ సమయంలో కాంగ్రెస్ కంచె.. ఇన్నేండ్లకు తొలగించె

- సీఎం క్యాంప్ ఆఫీస్‌కు రక్షణగా సమైక్య ప్రభుత్వం ఫెన్సింగ్
- దానిని మరింత పటిష్ఠం చేసిన బీఆర్‌ఎస్ సర్కారు
- తాజాగా అదే కంచెను తొలగించిన కాంగ్రెస్ ప్రభుత్వం
- గొప్పపనిగా చెప్పకోవడంపై సోషల్ మీడియాలో విమర్శలు

హైదరాబాద్, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ బేగంపేటలోని ముఖ్యమంత్రి అధికారిక నివాసం ముందు గురువారం కంచెను తొలగిస్తున్న దృశ్యాలు సర్వత్రా చర్చనీయాంశమయ్యాయి. కంచె తొలగించటాన్ని కొత్త ప్రభుత్వం గొప్పగా చెప్పుకొన్నది. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వేసిన కంచెను తాము తొలగించినట్టు ప్రకటించుకొన్నది. నూతన సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం సందర్భంగా 'ప్రగతిభవన్ ముందున్న కంచెను తొలగించాం. ఇక నుంచి అది ప్రగతిభవన్ కాదు.. ప్రజాభవన్. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి జ్యోతిబాపూలే ప్రజాభవన్‌గా మారుస్తున్నాం. అక్కడ ప్రజాదర్బార్ కొనసాగుతుంది' అని ప్రకటించారు. అయితే ఎలక్ట్రానిక్ మీడియాతోపాటు దాదాపు అన్ని సామాజిక › 2వ పేజీలో